# చిన్నప్పుడన్నీ ఆశ్చర్యమే!



దీవి సుబ్బారావు

# చిన్నప్పుడన్నీ ఆశ్చర్యమే!

## దీవి సుబ్బారావు ఇదివరకటి రచనలు

వైశాఖ సముద్రం

హంసలదీవి

మాటన్నది జ్యోతిర్లింగం

నవనవం

# చిన్నప్పుడన్నీ ఆశ్చర్యమే!

దీవి సుబ్బారావు

Chinnappudanni Aascharyame:
A Collection of Poems in
Telugu language by
Deevi Subbarao

First Edition: March 2001
Printed and Published by the Author

Copyright: Author

Composed at:
21st Century Business Communications
Dilsukhnagar, Hyderabad.

Cover Design:
G.V.Ramana

For Copies:
Deevi Subbarao
143, Vasavi Colony,
Hyderabad-500035.
Phone: 24036901

Price: Rs 50.00

# చిన్నప్పుడన్నీ ఆశ్చర్యమే!

ఇందులో వున్న పదహారింటిలో ఐదు - చిన్నప్పుడన్నీ ఆశ్చర్యమే!, వర్షం, సూర్యుణ్ణి చూశారా మీరు?, చలి, చిత్రమైన వస్తువు, ఎప్పుడో 1990,1991 ప్రాంతాల్లో రాసినవి. 'అకాలం' అంతకు చాలా ముందుది. మిగతావి తరువాతవి. వీటిల్లో కొన్ని పత్రికల్లో పడినవి.

# విషయసూచిక

చిన్నప్పుడన్నీ ఆశ్చర్యమే! ....................................................6

వర్షం ....................................................8

శైశవం....................................................11

సంధానం....................................................13

తప్త కాంచనం....................................................15

సూర్యుణ్ణి చూశారా మీరు? ....................................................18

చలి ....................................................19

అడుగు జాగ్రత్తగా వేయి....................................................21

సంకల్పం ....................................................22

అసందర్భం ....................................................23

సౌహృదం ....................................................25

అకాలం....................................................28

లిఖితం....................................................29

తెలిసిన పద్యాలు ....................................................30

చిత్కళ ....................................................31

# చిన్నప్పుడన్నీ ఆశ్చర్యమే!

చిన్నప్పుడన్నీ ఆశ్చర్యమే!

చూరు నుండి కారే వర్షపు చుక్కలు

రేవులో దిగిన ఆవుల మందలు

గూట్లో కువకువలాడే పావురాయి

ఎగిరే గాలిపటం కదిలే నీరు

దూదిపింజెల్లా తేలే మబ్బులు

వెన్నెట్లో పరిగెత్తే చందమామ

పాలు తాగే కుక్కపిల్ల

కళ్ళింత చేసుకొని చూస్తుంటారు పిల్లలు

ఎప్పుడూ కొత్తగా చెప్తుంటారు కవులు

వాళ్ళు భాషను పుట్టిస్తారు

వాళ్ళు భాషను పండిస్తారు

బ్రతుకుకీ మృత్యువుకీ మధ్య

దారి కడతారు

అమ్మ వొడిలో హాయిగా కన్ను మూస్తారు

అమ్మ చచ్చిపోతే రొమ్ము కుడుస్తూ ఆడుకొంటారు

వాళ్ళ ధ్వని ఓంకారం

వాళ్ళధ్యాస శ్రీకారం

లౌక్యం తెలిసిన వాళ్ళకి

అర్థం కాదు వాళ్ళ తీరు

రెండు భిన్న ధృవాల కావలి తీరం

వాళ్ళ వూరు

# వర్షం

పైనున్న ఆకాశం అడుగు నుండి

లోతైన మబ్బుల మడుగు నుండి

ఎగుర్తూ పోయే తెల్లకొంగల బారు నుండి

నిబ్బరంగా నిలబడ్డ గాలిగోపురం మీది గూడు నుండి

ఊరేగే ఉత్సవ విగ్రహం నుదుట మాయని

కుంకుమ బొట్టు నుండి

ఇళ్ళచూరు నుండి

రావాకు చివళ్ళ నుండి

తిరిగే పిల్లాడి చింపిరి జుట్టు నుండి

తారంగమాడే బంగారుతల్లి జడకుచ్చు నుండి

వంగిన బంతిపూమొక్క తొడిమ నుండి

ఈదురుగాలి గుండె నుండి

బోదురుకప్ప గొంతు నుండి

అంతా గమనిస్తున్న గోవుమాలక్ష్మి కంటి కొసల నుండి

తుంపరగా జల్లుగా

చినుకుగా ధారగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=976**

* * *

**Read other books of Deevi Subbarao @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=314**